

బాన్సువాడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు

# బాన్సువాడ అభివృద్ధి మేడ

- సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గానికి రూ. 10వేల కోట్లు
- ఆదర్శంగా తీర్చిద్దిన స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, అక్టోబర్ 29 : సమైక్య పాలనలో బానిసవాడగా ఉన్న బాన్సువాడను సీఎం కేసీఆర్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అభివృద్ధి మేడగా తీర్చిదిద్దారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే ఐదో స్థానంలో నిలబెట్టారు. రైతు బాంఢాగారంగా, ఎడ్యుకేషన్ హబ్‌గా, డబుల్ బెడ్ రూం ఇండ్లకు కేరాఫ్‌గా మార్చారు. వీటితోపాటు సాగు, తాగు నీరు, రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి ప్రజల మన్ననలు పొందారు. స్పీకర్ పోచారాన్ని లక్ష్మీ పుత్రుడిగా భావించే సీఎం కేసీఆర్.. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి అడిగినన్ని నిధులు ఇచ్చారు. దీంతో తొమ్మిదేండ్లలోనే రూ. 10వేల కోట్లతో నియోజక వర్గ రూపురేఖలను పూర్తిగా మార్చేశారు.

**దేశానికే ఆదర్శం డబుల్‌బెడ్‌రూం ఇండ్లు..**

దేశంలోనే ఎక్కడా లేని విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో పేదలకు 11వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిచారు. గృహ సముదాయాలకు మిషన్ భగీరథ ద్వారా శుద్ధజలం, కరెంటు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు.

**సాగునీటికి రంగానికి పెద్దపీట..**

నియోజకవర్గంలో రూ.300 కోట్లతో చెరువులను పునరుద్ధరించారు. రూ.150 కోట్లతో నిజాంసాగర్ కాలువలను ఆధునీకరించారు. రూ.106 కోట్లతో చందూర్, చింతకుంట ఎత్తిపోతలతోపాటు రూ.200 కోట్లతో సిద్దాపూర్ జలాశయయం నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. మంజీరాపై రూ. 175 కోట్లతో చెక్ డ్యాములు, మరో రూ.150 కోట్లతో కొత్తగా ఎత్తిపోతల నిర్మాణం చేపట్టారు. సుమారు 31 గురుకుల పాఠశాలు, కళాశాలలు, వసతిగృహాలు, రెసిడెన్సియల్ పాఠశాలను నెలకొల్పారు.



మాతా శిశు దవాఖాన




బాన్సువాడలోని చిల్డ్రన్స్ పార్క్



రుద్రూర్‌లోని ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ వ్యవసాయ కళాశాల

**నగరాలకు దీటుగా బాన్సువాడ**

బాన్సువాడ పట్టణాన్ని నగరాలకు దీటుగా అభివృద్ధి చేశారు. రూ.40 కోట్లతో ప్రధాన రహదారి, రూ.3 కోట్లతో మున్సిపల్ భవనం, రూ. కోటీ యాభై లక్షలతో అంబేద్కర్ భవనం, రూ. కోటీ యాబై లక్షలతో రెవెన్యూ కార్యాలయాలు, రూ. రెండు కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ మినీస్టేడియం, రూ. 4కోట్లతో మల్టీ జనరేషన్ పార్కు, చిల్డ్రన్స్ పార్కు, రూ. రెండు కోట్లతో సమీకృత మార్కెట్‌ను నిర్మించారు. రూ.7 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్ నిర్మించారు.

**ఉచిత కరెంటుకు 170 కోట్లు..**

బాన్సువాడ మండలంలో రూ.90 కోట్లతో 225కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయించారు. 43వేల మంది రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఉండగా, ఉచిత కరెంటు కోసంఏటా రూ.170 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రూ.150 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేశారు. మిషన్ భగీరథ పథకానికి రూ.2000 కోట్లు ఖర్చు చేసి 60,797 గృహాలకు తాగునీరు అందిస్తున్నారు.

**సంక్షేమమే ధ్యేయంగా..**

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా నియోజకవర్గంలో 15 వేల మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం అందించారు. బాలింతలకు కేసీఆర్ కిట్ ద్వారా రూ.120 కోట్లు కేటాయించారు. మత్స్యకారులకు రూ.100 కోట్లతో చేప పిల్లలను పంపిణీ చేశారు. రూ.300 కోట్లతో గొల్ల కుర్మలకు రాయితీపై జీవాలను అందించారు. రైతుబంధు పథకం ద్వారా అన్నదాతకు రూ.600 కోట్ల పంట పెట్టుబడి సాయం అందించారు.

**నాణ్యమైన వైద్య సేవలు..**

బాన్సువాడలో నాణ్యమైన వైద్యం అందించేందుకు రూ.20 కోట్లతో వంద పడకల మాతాశిశు దవాఖానతోపాటు రెండు బస్తీ దవాఖానలు నిరిచారు. రూ.కోటితో బ్లడ్ బ్యాంక్, ఎన్ఐసీయూ కేంద్రంతోపాటు కోటగిరి, వర్ని దవాఖాలను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ. 20.25 కోట్లు కేటాయించారు. నియోజకవర్గంలో రూ.1000 కోట్లతో రహదారులు, రూ.400 కోట్లతో కమ్యూనిటీ హాల్స్ నిర్మించారు.



కొనసాగుతున్న నాగమడుగు మత్తడి నిర్మాణ పనులు

# జుక్కల్.. ప్రగతి పరుగుల్

- బీఆర్ఎస్ పాలనలో నవశకం
- తొమ్మిదేండ్లలో మారిన రూపురేఖలు
- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ప్రత్యేక చొరవ

నిజాంసాగర్, అక్టోబర్ 29: అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిన ఆ నియోజకవర్గమే జుక్కల్. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో పూర్తి నిర్లక్ష్యానికి గురైందీ ప్రాంతం. గ్రామాలకు రహదారులు లేవు. గొంతు తడుపుకొనేందుకు నీరుండేది కాదు. ఇక సాగునీటి సంగతి అయితే పట్టించుకున్న వారే లేరు. విద్య, వైద్య వసతులు అసలే లేని దైన్య పరిస్థితి. అలాంటిది స్వరాష్ట్రంలో జుక్కల్‌లో ప్రగతి పరుగులు పెట్టింది. కేసీఆర్ అధికారం చేపట్టాక అభివృద్ధి బాట పట్టింది. దశాబ్దాల పాటు పడిన కష్టాలు, కన్నీళ్లను దూరం చేసుకొని బీఆర్ఎస్ పాలనలో ప్రగతి పథాన పయనిస్తున్నది. వేల కోట్లాతో వంతెనలు, రహదారుల నిర్మాణం, ప్రతీ గ్రామానికి బీటీరోడ్డు, వాడవాడలా సీసీ రోడ్లు, ఇంటింటికీ మిషన్ భగీరథ జలాలు, డ్రైనేజీలు ఇలా అన్ని వసతులు సమకూరాయి. విద్య, వైద్యరంగంలో విశేష ప్రగతి సాధ్యమైంది. చదువుకోవడానికైనా, వైద్య సేవల కోసమైనా ఇతర ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన దుస్థితి పోయింది.

**'నాన్ కమాండ్'కు నాగమడుగు భరోసా..**

సీఎం కేసీఆర్ సహకారం, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే చొరవతో బీడు భూములు సాగులోకి వచ్చాయి. నిజాంసాగర్ మండలంలోని కొమలంచ–వొడ్డెపల్లి గ్రామ శివారులో మంజీరా పరీవాహక ప్రాంతంపై రూ.476 కోట్లతో నాగమడుగు మత్తడి నిర్మాణ పనులను ప్రారంభించించారు. దీంతో నాన్‌కమాండ్ ఏరియాలోని 40వేల ఎకరాల భూములు సాగులోకి రానున్నాయి. నియోజకవర్గంలో వాగులపై 13 చెక్‌డ్యాంలు మంజూరయ్యాయి.

**ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం..**

తొమ్మిదేండ్ల క్రితం నియోజకవర్గంలో 120 గ్రామాలకు రోడ్డే లేకపోయేది. అలాంటిది కేసీఆర్ పాలనలో దాదాపు అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించారు. సంగారెడ్డి–అకోలా–నాందేడ్ రహదారిని జాతీయ రహదారిగా మార్చడంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి దూసుకుపోతున్నది. నిజాంసాగర్‌లో మంజీరా నదిపై రూ.25 కోట్లతో వంతెన నిర్మించడంతో దశాబ్దాల ఇక్కట్లు దూరమయ్యాయి. పిట్లం మండలంలో కుర్తి వంతెన, పెద్దకొడప్‌గల్ మండలంలో రూ.8 కోట్లతో తక్కడపల్లి వంతెన, బిచ్కుంద మండలంలో దేవాడ వంతెన పెద్దతక్కడపల్లి వంతెన, బిచ్కుంద–బాన్సువాడ రహదారి, పిట్లం–బాన్సువాడ రహదారి, నిజాంసాగర్–పిట్లం చౌరస్తా రహదారి నిర్మాణాలతో రవాణా వ్యవస్థ ఎంతగానో మెరుగుపడింది. రూ.6 కోట్లతోనిజాంసాగర్–గున్కుల్ వంతెన, సింగీతం వాగుపై రూ.4 కోట్లతో బ్రిడ్జి నిర్మించారు. మిగిలిపోయిన రహదారులు, వంతెనల నిర్మాణాలకు ఇటీవలే రూ100 కోట్లు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి.



బిచ్కుందలోని వంద పడకల దవాఖాన

**వైద్యరంగానికి కోట్లాది నిధులు**

పిట్లం మండలంలో 30 పడకల దవాఖాన మంజూరైంది. పనులు సైతం ప్రారంభమయ్యాయి. బిచ్కుంద మండల కేంద్రంలో రూ.8 కోట్లతో నూతన దవాఖాన నిర్మాణం పూర్తిచేసి, డయాలసిస్ సేవలు సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పుడది వంద పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. వసతులు సమకూర్చేందుకు రూ.26 కోట్ల నిధులు సైతం మంజూరు చేశారు.

**మెరుగుడిన విద్యావ్యవస్థ**

గతంలో టెన్త్, ఇంటర్ చదువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. ప్రతీ మండలానికి కస్తూర్బా, గురుకుల పాఠశాలలు ఏర్పాటయ్యాయి. బిచ్కుందలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డిగ్రీ కళాశాల బీఆర్ఎస్ హయాంలోనే మంజూరు కావడం విశేషం.

**నిజాంసాగర్‌కు పూర్వ వైభవం**

నిజాంసాగర్ ఎగువన కర్ణాటక, మహారాష్ట్ర అక్రమ ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు ఎడారిగా మారింది. సీఎం కేసీఆర్ కాళేశ్వరం నీటిని తీసుకొచ్చి నిజాంసాగర్‌కు పూర్వవైభవం తెచ్చారు. కాళేశ్వరం గంగ నడిచొచ్చిన తరుణంలో నిజాంసాగర్ ఆయకట్టు కింద రెండు పంటల సాగుకు ఢోకా లేకుండా పోయింది.



కుర్తివాగుపై నిర్మించిన వంతెన



నియోజకవర్గంలోని జాతీయ రహదారి